# 8

# ప్రార్థన ద్వారా ఆరాధన

దేవునితో సన్నిహితమైన సంబంధం కలిగించే ఒక మార్గం ప్రార్థన, ఎందుకంటే ప్రార్థనయందు మన ఆత్మలు భరించే అంతరంగపు భావాలోచనలోను మనం ప్రార్థనయందు వ్యక్తపరచగలం. చెప్పాలంటే, ప్రార్థన ద్వారా దేవుని సముఖానికి ప్రవేశించే మన హృదయాల్లో ఏమున్నా, భూలోక సంబంధమైనవాటినుండి మన జీవితాల్లో అతి ప్రాముఖ్యమైన విషయాలవరకు ఆయనకు విన్నవించుకోవచ్చు. "ప్రతి విషయము" (ఫిలిప్పీయులకు 4:6) మన ప్రార్థనలో చేర్చవచ్చు. దేవునికి ఏది అల్పమైనది కాదు.

మన ప్రార్థనలో ఎక్కువ సహాయం కొరకు దేవుని అర్థించటం అయ్యుండవచ్చు. ప్రార్థనకు అలా సమీపించటం బహు పరిమితి అయ్యుంటుంది. మన ప్రార్థనలో కృతజ్ఞతాస్తుతులు చెల్లించటం, స్తుతి, ఆయనతో మనం పంచుకోదలచిన అనేక యితర తలంపులు చేర్చబడాలి. ఇలాంటి అంశ విషయం అపరిమితమైయుంటుంది. మన జీవితంలో పెత్తనాలు, విజయాలు, బాధలు ఆనందించటానికి హేతువులు అనే ప్రతి దాన్ని గూర్చి దేవుడు అక్కర కలిగియున్నాడు.

మనం ప్రార్థించేటప్పుడు, ఈ క్రిందివాటిని గుర్తించాలి:

(1) ఆయనతో చెప్పుకొనడానికి దేవుడు మనలను తన సన్నిధిలోనికి ఆహ్వానించ సిద్ధంగా ఉన్నాడు (మత్తయి 7:7; హెబ్రీయులకు 4:16).

(2) **ఆత్మ** మనకు సహాయం చేయుచున్నది (రోమా 8:26, 27).

(3) దేవుడు సర్వశక్తుడు గనుక మన విన్నపాలకు జవాబు యివ్వగలవాడు (ఎఫెసీయులకు 3:20).

(4) మన హృదయాంతరంగములను, మనోభావాలు, కోర్కెలు, ఆశలు దేవునికి మనము వ్యక్తపరచుకొనవలసిన అవసరత మనకుంది (ఫిలిప్పీయులకు 4:6).

(5) మన దైనిక అవసరతలు తీర్చబడడానికి మనం దేవునిపై ఆధారపడాలి (ఫిలిప్పీయులకు 4:19).

(6) మనం సంపూర్ణంగా సహృదయం కలిగి (దాపరికం లేకుండ) ఉండాలి. ఎందుకంటే దేవునికంతా బట్టబయలే (హెబ్రీయులకు 4:13).

(7) సర్వశక్తుని యెదుట మనము అయోగ్యులము. అయినా, క్రీస్తువారి మధ్యవర్తిత్వం ద్వారా మనం అంగీకరింపబడతాం (హెబ్రీయులకు 4:14, 15).

(8) దేవుడు ఆలకించడానికిని, జవాబు యివ్వడానికిని యిష్టపడతాడు (1 పేతురు 3:12).

అంగీకారయోగ్యంగా ప్రార్థన చేసేవారు ఆయనను ఎరిగినవారై దేవునితో ఉన్న సన్నిహిత సంబంధాన్ని బట్టి ప్రార్థిస్తారు. ప్రార్థించుట నేర్చుకోవాలంటే దేవుని గూర్చి

నేర్చుకోవాలి. మనం ఆయనను ఎరిగినప్పుడు ఆయనతో మనం ఏమి పంచుకోవాలో ఆయనతో మనం ఎలా మాట్లాడాలో బహుగా గ్రహించగలం. చాలినంతగా మన అంతరంగపు భావాలను ఎన్నడూ వ్యక్తపరచుకొనలేం, అయితే మనకు సహాయముంది. బలహీనమైన మన ప్రయాసలను పరిశుద్ధాత్మ తీసికొని దేవునికి అర్థమయ్యే రూపంలో వాటిని అందిస్తాడు (రోమా 8:26, 27).

## ప్రార్థన అనేది బైబిలు చర్చనీయాంశం

బైబిలు యొక్క గొప్ప చర్చనీయాంశాలలో ప్రార్థన ఒకటి. పాత నిబంధనలో ఉపయోగించబడిన కొన్ని ప్రధానమైన పదాలు ఏవంటే *palal* అనే హెబ్రీ క్రియా వాచకం, ("ప్రార్థించు") మరియు నామవాచకం *tephillah* ("ప్రార్థన"). మరొక హెబ్రీ క్రియా వాచకం *nah,* అంటే "వేడుకొనుట" అనేది "యాశించుట" లేక "ప్రార్థించుట." క్రొత్త నిబంధనలో, గ్రీకు క్రియా వాచకము *proseuchomai* ("ప్రార్థించు") దానికి క్రియావాచకము *proseuche* ("ప్రార్థన").

పాత నిబంధనలోని 39 పుస్తకాల్లో 18 పుస్తకాల్లో తప్ప తక్కినవాటన్నిటిలో కనీసం ఈ పదాల్లో ఒకటి ఉపయోగించబడింది. క్రొత్త నిబంధనలో 27 పుస్తకాల్లో 8 పుస్తకాల్లో తప్ప తక్కినవాటన్నిటిలో ఉపయోగించబడింది. తక్కిన అనేక పుస్తకాల్లో "ప్రార్థించు" మరియు "ప్రార్థన" అనే పదాలు ఉపయోగించకపోయినా ప్రార్థన అనే భావన చేర్చబడింది. "అడగమని" దేవుడు ఇశ్రాయేలుకు తెలిపాడు (యెహెజ్కేలు 36:37). వర్షం కొరకు దేవుని అడగమని జెకర్యా అన్నాడు (జెకర్యా 10:1). "ప్రార్థన" అనే అర్థంతో "అడుగు" అనే పదాన్ని యోహాను తరచుగా ఉపయోగించాడు (యోహాను 14:13, 14, 16; 15:7, 16; 16:23, 24, 26; 1 యోహాను 3:22; 5:14-16).

## యేసు ప్రార్థనలు

యేసు జీవితం యొక్క గుర్తింపదగిన ముఖ్యాంశం ఏమంటే ఆయన ప్రార్థనయందు కాలం గడిపారు. యే యితర సువార్త రచనలుకంటే లూకాలో ఎక్కువగా ఆయన ప్రార్థనలు ప్రస్తావించబడ్డాయి. యేసు ప్రార్థించినట్టు దాఖలు చేయబడిన పదిహేడింటిలో యిక్కడ మంచి సంగ్రహముంది:

> ఇది నాలుగు గుంపులుగా విభాగింపవచ్చు. (1) ఆయన జీవితములో కీలకమైన క్షణాల్లో ప్రార్థనల్లో: (a) ఆయన బాప్తిస్మము (లూకా 3:21), (b) ఆయన అపొస్తులులను ఏరుకొనుట (6:12, 13), (c) ఆయనను మెస్సీయాగా ఒప్పుకొనుట (9:18), (d) ఆయన రూపాంతరం (9:29), (e) సిలువకు ముందు గెత్సెమనేలో (22:39, 40), మరియు (f) సిలువపై (23:46). (2) ఆయన పరిచర్య కాలంలో ప్రార్థనలు: (a) యూదా మత నాయకులతో సంఘర్షణ పడక ముందు (5:16), (b) "ప్రభువు ప్రార్థన" యివ్వక ముందు (11:1), (c) గ్రీకు దేశస్థులు ఆయన యొద్దకు వచ్చినప్పుడు (యోహాను 12:7, 8), మరియు (d) ఐదువేలమందికి ఆహారము పెట్టిన తరువాత (మార్కు 6:46), (3) ఆయన అద్భుతము యొద్ద ప్రార్థనలు: (a) జన సమూహమును

బాగుచేయుట (1:35), (b) ఐదువేలమందికి ఆహారము పెట్టక ముందు (6:41), (c) మూగ చెవిటివానిని బాగుచేయుట (7:34), మరియు (d) మృతినుండి లాజరును లేపుట (యోహాను 11:41). (4) యితరుల కొరకు ప్రార్థనలు: (a) పదకొండు మంది కొరకు (17:6–19), (b) సంఘమంతటి కొరకు (17:20–26), (c) సిలువలో మేకులతో కొట్టినవారి కొరకు (లూకా 23:34), మరియు (d) పేతురు కొరకు (22:32).[1]

యేసు యితరుల కొరకు ప్రార్థించినా, ఆయన కూడ తన్ను తాను ప్రార్థనలో చేర్చుకొన్నాడు (యోహాను 17:1–26).

దేవునితో సంగతులు తెల్పుకోవటం ఆయనకు ప్రాముఖ్యంగా ఉండింది. "శరీరధారియైయున్న దినములలో మహా రోదనముతోను కన్నీళ్లతోను, తన్ను మరణము నుండి రక్షింపగలవానికి ప్రార్థనలను యాచనలను సమర్పించి, భయభక్తులు కలిగి యున్నందున ఆయన అంగీకరింపబడెను" (హెబ్రీయులకు 5:7). అపొస్తలులను ఏరి తీసికొనక ముందు ఆయన రాత్రంతయు తండ్రికి ప్రార్థించారు (లూకా 6:12–16).

తన పరలోకపు యింటినుండి ఆయన దూరంగా ఉన్నాడు. పరలోకపు తండ్రినుండి వేరుగా ఉన్నాడు. విదితంగా తండ్రి యొక్క వ్యక్తిగతమైన ప్రసన్నత యొక్క సన్నిహితత్వాన్ని ఆయన అందుబాటులో లేకుండ ఉన్నారు. మరియు ఆయనతో మాట్లాడుటకు తరచుగా వాంఛించారు. మనకు సామర్థ్యము కలిగిన దానికంటె సంపూర్ణ అంతస్థులో దేవుని ప్రసన్నతను ఆయన గుర్తించగలిగియున్నను ఆయన ప్రార్థనా జీవితము మనకు మాదిరిగా ఉంది.

## ప్రార్థనను గూర్చిన యేసు బోధ

యేసు ప్రార్థించడం మాత్రమే గాక, ప్రార్థనను గూర్చి గొప్ప పాఠాలను కూడ ఆయన బోధించారు. యేసు ప్రార్థించుచుండగా, ఆయన శిష్యులలో ఒకడు, యోహాను తన శిష్యులకు నేర్పినట్టుగా మాకును ప్రార్థన చేయ నేర్పుమని ఆయనను అడిగాడు. ఎంతో తరచుగాను, మనఃపూర్వకముగాను ఆయన ప్రార్థన చేయుచుండగా వారు చూచినది ఆయన ఉపదేశాన్ని వెదకునట్లుగా వారిని నడిపించి యుండవచ్చు (లూకా 11:1). ఈ మనవికి బదులుగా "ప్రభువు ప్రార్థనని" తరచుగా పిలువబడేదాన్ని యేసు యిచ్చారు (లూకా 11:2–4; మత్తయి 6:9–13 కూడ చూడు). దీనికి మంచి పేరు "మాదిరి ప్రార్థన" కావచ్చు.

ఈ ప్రార్థన సూటిగాను, నటన లేనిదిగాను ఉంటుంది. గౌరవంతోను, విన్నపంతోను తండ్రికి ప్రార్థించుతూ త్వరలో స్థాపింపబడనున్న ఆయన రాజ్యము యొక్క రాక కొరకు అడుగమని యేసు తన శిష్యులకు తెలిపాడు (మత్తయి 4:17; మార్కు 1:15; 9:1). వారి అనుదిన ఆహారము కొరకును, పాపముల క్షమాపణ కొరకును, క్షమించే హృదయం కొరకును, శోధన సమయాల్లో సహాయం కొరకును, దుష్టులనుండి తప్పించబడే దాని కొరకును అడుగుడని ఆయన వారికి ఆదేశించారు.

విస్తరించిన భాషతో గాక మానవ ప్రాథమిక అవసరతలు వ్యక్తపరచడమే ఈ ప్రార్థనలో ఉన్న రమ్యత. విషయంలో ఇది సంపూర్ణమైనదైనట్టు భావింపబడునట్లు ఉద్దేశింపబడలేదు. "ఈ ప్రార్థన ప్రార్థించుడి" అని ఆయన చెప్పలేదు. దాని, "ఈలాగున ప్రార్థించుడి" అని ఆయన చెప్పారు (మత్తయి 6:9). "విధముగా" అని (KJV) అంది. మన ప్రార్థనలు ఉండవలసిన సరళతకు మాదిరిగా యేసు ఈ ప్రార్థనను యిచ్చారు.

రాత్రి అంతా పరలోకపు తండ్రికి ప్రార్థన చేసినప్పుడు యేసు ఈ ప్రార్థనను వల్లించ లేదు (లూకా 6:12). దాఖలు చేయబడిన యేసు యొక్క పెద్ద ప్రార్థనలో "ప్రభువు ప్రార్థనలోని" ఆలోచనలేవియు ఉన్నట్టు లేదు. ఆ ప్రార్థనలో (యోహాను 17:1-26) తన్ను గూర్చియు, ఆయన అనుచరులను గూర్చియు, వారు మార్చినవారిని గూర్చియు బహు నేరుగా ఆయన తండ్రితో తెలుపుకొన్నారు. ఇందలి విషయము "మాదిరి ప్రార్థనలోనిదే" కాకపోయినను ప్రత్యేకమైన పరిస్థితిని గూర్చి ప్రార్థించుటకు ఈ ప్రార్థన ఉదాహరణగా ఉంటుంది.

మనం ప్రార్థించునప్పుడు యితరుల దృష్టిని పొందునట్లు బహిరంగ ప్రదర్శనం చేయకూడదని యేసు బోధించారు. దేవునికి మన ఒంటరి ప్రార్థనలు నెమ్మదియైన, సరళమైన విధానంలో తెలుపుకోవలసియుంటుంది (మత్తయి 6:5, 6). మాటలను పదే పదే ఉపయోగించకుండ ఉండాలి (మత్తయి 6:7). వేషధారులవలె మనుషులకు కనబడవలెనని ముఖములను వికారము చేసికొనుట స్వరములలో భక్తిని కనుపరచుట, కరములను ఆడించుట మనుషులను మెప్పింపవచ్చునేమో గాని, దేవుని కాదు. ఆయనను ఒప్పించనవసరం లేదు. ఒప్పింపబడనేరడు. మానవ బలహీనత ఆయన మీద మనము ఆనుకొనుట మన అవసర కాలంలో సహాయపడతాయని మనం గుర్తించాలి (హెబ్రీయులకు 4:16). ఆయన మీద మనం ఆనుకొనుట ఆయనయందు మనం నమ్మికయుంచుట అనే సద్గుణాలు తగినవైయున్నట్టు ఆయన చూస్తాడు, అభినందిస్తాడు (మత్తయి 8:10; 15:28).

పొందుటకు మనం అడగాలని యేసు చెప్పారు (మత్తయి 7:7). ఆహారము యొక్క అవసరతలో మధ్య రాత్రిలోనైనా భారం మోపితే ఒక స్నేహితుడు ఎలా ప్రత్యుత్తరం యిస్తాడో అదే విధంగా దేవుడు కూడ మనకు జవాబు యిస్తాడు (లూకా 11:5-13).

మనం క్షమాపణ నిమిత్తం కూడ ప్రార్థించాలి. ఇతరుల కంటే తాము శ్రేష్ఠులమని భావించే స్వనీతిపరులవలె గాక వినయముతో పాపక్షమాపణ వెదకే దేవుని పిల్లలు నీతిమంతులుగా తీర్చబడతారు (లూకా 18:9-14). భారమైన ఋణము క్షమింపబడి నప్పుడు తన తోటి దాసుని అల్పమైన అప్పును క్షమింపలేని ఒకని గూర్చిన ఉపమానమును ప్రభువు చెప్పారు (మత్తయి 18:21-35). ఈ విధంగా, మనము క్షమింపబడను ఎదురు చూస్తే, మనము యితరులను క్షమించ నేర్చుకోవాలి.

ప్రభువు నేర్పిన గొప్ప పాఠాలలో ఒకటి "విసుకక నిత్యము ప్రార్థన చేయవలెననునది." దీన్ని ఉదహరించడానికి గాను మాటి మాటికి వచ్చి గోజాడు తున్నందున అన్యాయస్థుడైన న్యాయాధిపతినుండి ఒక విధవరాలు సహాయము పొందిన సంగతిని ఆయన చెప్పారు (లూకా 18:1-8).

సమీపించిన ఆయన మరణాన్ని బట్టి వేదనలో మునిగియుండగా, మేలుకొని ప్రార్థించుడని ఆయన తన శిష్యుల్ని మందలించాడు (మత్తయి 26:41). వారి పరిస్థితిలో ప్రార్థన ప్రాముఖ్యమైనది. అయితే దానంతట అదే సరిపోదు. వారు మేల్కొనియుండుట కూడ అవసరమే. ప్రార్థన “తట్టు” మరియు “వెదకు” అనే మన బాధ్యతలనుండి మనలను విడిపించదు (మత్తయి 7:7, 8). మనం జ్ఞానం కొరకు అడుగవలసినవారమైయున్నా (యాకోబు 1:5), జ్ఞానాన్ని పొందడానికి మన వంతు కూడ మనం చేయవలసి ఉంటుంది (సామెతలు 4:5, 7; 23:23), దానిని కనుగొనడానికి మంచి సలహాను కూడ ఉపయోగించాలి (సామెతలు 13:10బి). మనం ఏమి చేయలేమో దానికొరకు దేవుని మీద ఆధారపడి మన ప్రార్థనలకు జవాబును పొందడానికి మన వంతు మనం చేయాల్సి ఉంటుంది. ఒక ప్రాచీన కాలపు సామెత ఈ భావాన్ని వ్యక్తపరుస్తుంది: “జవాబు సంపూర్ణంగా దేవుని మీద ఆధారపడినట్టు ప్రార్థించు, జవాబు సంపూర్ణంగా నీ మీద ఆధారపడినట్టు పని చేయి.”

## ఆది సంఘం యొక్క ప్రార్థనలు

అపొస్తలుల కార్య గ్రంథ ప్రకారము ఆది సంఘపు కార్యక్రమాల్లో ప్రార్థన పూర్ణమగుటకు అవసరమైన భాగమైయుంది. సభ్యులు కలిసి ప్రార్థన చేశారు, వ్యక్తిగతంగాను చేశారు. వారు దేవుని మీద ఆధారపడినందునను వారి మనవులు ఆయనకు చేసినందునను, వారిని బలపరచుటకు, సహాయము చేయుటకు వారి ద్వారా పని చేయుటవలన సహాయము చేశాడు. సంఘము త్వరగా పెరగటంలోని కారణాలలో ఒకటి ఆది క్రైస్తవుల యొక్క మనఃపూర్వకమైన ప్రార్థనయై ఉంది. అపొస్తలుల కార్య గ్రంథములో ఈ క్రింది ప్రార్థనలను లూకా ప్రస్తావించాడు:

1. క్రొత్తగా జన్మించిన సంఘం ప్రార్థనలో కొనసాగింది (అపొస్తలుల కార్యములు 2:42).
2. యేసు నామమున మాట్లాడ వద్దని పేతురు, యోహానులు ఆజ్ఞపొందిన తరువాత వారు శిష్యులయొద్దకు తిరిగి వచ్చారు. సంఘము ప్రార్థనయందు దేవునివైపు చూచింది (అపొస్తలుల కార్యములు 4:24–31).
3. వాక్య పరిచర్యయందును, ప్రార్థనయందును వారు గడుపగలిగినట్లుగా ధర్మ కార్యము యొక్క బాధ్యతను అపొస్తలులు యితరులకు అప్పగించారు (అపొస్తలుల కార్యములు 6:4).
4. విధవరాండ్ర అవసరతలు తీర్చడానికి ఏర్పర్చబడిన ఏడుగురు మనుష్యులకు ఆ పనిని అప్పగించక ముందు అపొస్తలులు ప్రార్థించారు (అపొస్తలుల కార్యములు 6:6).
5. రాళ్లతో చావగొట్టబడుచుండగా స్తెఫను యేసుకు ప్రార్థించాడు (అపొస్తలుల కార్యములు 7:59, 60).
6. వారు పరిశుద్ధాత్మను పొందినట్లు సమరయలోని శిష్యులపై తమ చేతులుంచక ముందు పేతురు, యోహానులు ప్రార్థించారు (అపొస్తలుల కార్యములు 8:15).

7. క్షమాపణ కొరకు ప్రార్థించుమని సీమోనుకు చెప్పాడు (అపొస్తలుల కార్యములు 8:22), తన కొరకు ప్రార్థించుడని అతడు పేతురు, యోహానులను అడిగాడు (అపొస్తలుల కార్యములు 8:24).

8. దొర్కాను బ్రతికించక మునుపు పేతురు ప్రార్థించాడు (అపొస్తలుల కార్యములు 9:40).

9. యొప్పేలో, భోజనము కొరకు వేచియుండగ మేడ గదిమీద పేతురు ప్రార్థిస్తున్నాడు (అపొస్తలుల కార్యములు 10:9; 11:5).

10. అతడు చెరసాలలోనుండగా సంఘము పేతురు కొరకు ప్రార్థించింది (అపొస్తులుల కార్యములు 12:5, 12).

11. వారి తొలి సువార్త ప్రయాణానికి పౌలు, బర్నబాలను పంపక ముందు ప్రార్థనలు జరిగాయి (అపొస్తలుల కార్యములు 13:3).

12. పెద్దలను నియమించక ముందు పౌలు, బర్నబాలు ప్రార్థించారు (అపొస్తలుల కార్యములు 14:23).

13. ఫిలిప్పీ చెరసాలలో ఉండగా పౌలు, బర్నబాలు అర్ధరాత్రివేళ ప్రార్థించారు (అపొస్తలుల కార్యములు 16:25).

14. ఎఫెసులోని పెద్దలకు పౌలు వీడ్కోలు చెప్పినప్పుడు, వారందరు మోకరించి ప్రార్థించారు (అపొస్తలుల కార్యములు 20:36).

15. త్రోయనుండి పౌలు వెళ్లిపోతుండగా సముద్ర తీరాన ప్రార్థనలు జరిగాయి (అపొస్తలుల కార్యములు 21:5).

16. తన్ను శుద్ధి చేసికొంటూ పౌలు దేవాలయంలో ఉన్నప్పుడు అతడు ప్రార్థించాడు (అపొస్తలుల కార్యములు 22:17).

17. పొప్లి తండ్రిని స్వస్థపరచక ముందు పౌలు ప్రార్థించాడు (అపొస్తలుల కార్యములు 28:8).

## ప్రార్థనపై పౌలు ఉపదేశము

పౌలు తరచుగా ప్రార్థించినట్టు అపొస్తలుల కార్య గ్రంథమునుండి మనం నేర్చుకొంటాం. ఇతరులను గూర్చి అతడు ప్రార్థించిన వాస్తవంలోనికి అతని ఉత్తరాలు మనకు సంపూర్ణ జ్ఞానంనిస్తాయి.[2] ఇతరులు కూడ పౌలు కొరకు ప్రార్థించారు.[3]

"ఎడతెగక ప్రార్థన చేయుడనియు" (1 థెస్సలొనీకయులకు 5:17), "ప్రార్థనలయందు పట్టుదలగలవారై" ఉండవలెననియు (రోమా 12:12; కొలొస్సయులకు 4:2 చూడు) పౌలు క్రైస్తవులకు ఆదేశించాడు. మన ప్రార్థనలు దేవుని మహిమపరచునవైయుండాలి (రోమా 15:5, 6), ఆయనను స్తుతించునవైయుండాలి (ఎఫెసీయులకు 1:6, 12), కృతజ్ఞతాస్తుతులు చెల్లించునవైయుండాలి (ఫిలిప్పీయులకు1:3; కొలొస్సయులకు 1:3), విజ్ఞాపనములు చేయునవైయుండాలి (1 తిమోతి 2:1). అనుగ్రహము కొరకు వేడుకొనునవైయుండాలి (1 పేతురు 1:3, 4).

దేనిని గూర్చియు చింతపడక తమ విన్నపాలను దేవునికి తెలియజేయుడని పౌలు ఫిలిప్పీయులను హెచ్చరించాడు (ఫిలిప్పీయులకు 4:6). రాజుల కొరకు, అధికారుల కొరకు ప్రార్థించుడని అతడు చెప్పాడు (1 తిమోతి 2:1, 2).

సంఘంలో బహిరంగ ప్రార్థన నడిపించే బాధ్యత పురుషుడిది. "ప్రతి స్థలమందును పురుషులు ప్రార్థించవలెనని" పౌలు కోరాడు (1 తిమోతి 2:8ఎ). ఇక్కడ ఉపయోగించ బడిన గ్రీకు పదం *andros*, అంటే వయస్సు వచ్చిన పురుషుడు, మనిషి (మత్తయి 15:38; మార్కు 6:20). ఈ సందర్భంలో దీని అర్థం భర్త అని (మత్తయి 1:16; మార్కు 10:12).

ఈ "పురుషులు" "ప్రతి స్థలంలోను" ప్రార్థించాలి (గ్రీకు.: *en panti topo*), క్రైస్తవులు కూడే ప్రతి స్థలములోను అని అర్థం. "స్థలముతో" "ప్రతి" అని ఉపయోగించినప్పుడు సాధారణమైన అర్థమేమంటే "సంఘము కూడుకొను స్థలం" అని (1 కొరింథీయులకు 1:2; 2 కొరింథీయులకు 2:14; 1 థెస్సలొనీకయులకు 1:8). ఈ లేఖన భాగాల్లోని దేనియందును "లోకమంతటిలో ప్రతి స్థలమని కాదు." "స్థలము" దాని అంతటికి అదే కొన్నిసార్లు దేవాలయము వంటి కూడిక స్థలమని అర్థం (మత్తయి 24:15; యోహాను 4:20; 11:48; అపొస్తలుల కార్యములు 6:13; 21:28).

బహిరంగ సమాజాల్లో స్థానిక సంఘంలోని పురుషులు నడిపించే పాత్రను తీసికోవాలి. స్త్రీలు మౌనంగా ఉండి సంఘ కూడికకు ప్రసంగించ కూడదు (1 కొరింథీయులకు 14:34, 35). వారు ఉపదేశాన్ని నెమ్మదిగా పొందవలసిందేగాని పురుషులకు ఉపదేశించడం గాని, వారిమీద అధికారం చేయడం గాని కూడదు. స్త్రీలు లోబడి యుండవలసిందే (1 తిమోతి 2:11, 12).

ఈ ఉపదేశము నాగరికత సంబంధమైన ఆచారాల మీద ఆధారపడలేదు. క్రీ.శ. మొదటి శతాబ్దంలో అన్య మతముల సేవలలో నాయకులుగా ఉండేవారు. వారికి భిన్నంగా క్రైస్తవ స్త్రీలు బహిరంగ సమాజ కూడికలలో నడిపించే పాత్ర కలిగి ఉండకూడదు. ఇది దేవుని సృష్టి క్రమం మీదను ఏదెను తోటలో ఆమె అవిధేయత మీదను ఆధారపడియుంది (1 కొరింథీయులకు 11:3, 8, 9; 14:34). ఏదెను తోటలో ఆమె అతిక్రమం కొరకు స్త్రీకి అనుభవింపబడిన శిక్షను ఇది సూచిస్తూ ఉండవచ్చు. "నీ భర్తయెడల నీకు వాంఛ కలుగును; అతడు నిన్ను ఏలును" (ఆదికాండము 3:16బి; 1 తిమోతి 2:13, 14 చూడు).

పురుషులు ప్రార్థన నడిపించుతూ సంఘ కూడికకు పిలుపునిస్తూ, ఉపదేశించుచూ ఆరాధనా కార్యక్రమాన్ని చేపట్టేలా దేవుని క్రమాన్ని గౌరవించే స్త్రీలు చూస్తారు. భక్తిగల స్త్రీలు పురుషులను నాయకులుగా గౌరవించి లోబడియుంటారు.

## ప్రార్థన కొరకు ఉపదేశాలు

దేహం యొక్క వైఖరి ప్రార్థనలో ప్రాముఖ్యమని కొందరు తలంచుతారు. ప్రార్థన చేయునప్పుడు నిలిచియుండడం తప్పు ఎందుకంటే ఉపమానంలో యేసుచే ప్రస్తావింపబడిన స్వనీతిపరుడగు పరిసయ్యుడు ప్రార్థన చేసేటప్పుడు నిలిచియున్నాడని

ఒక వ్యక్తి అన్నాడు (లూకా 18:11). అతడు విస్మరించిన వాస్తవమేమంటే దేవుని దృష్టిలో నీతిమంతునిగా తీర్చబడిన పశ్చాత్తాప్తుడు సహితము నిలిచియున్నవాడే (18:13; మార్కు 11:25ని కూడ చూడు). పలు విధములైన దేహ వైఖరులు కూడ ప్రార్థనలో ప్రదర్శించబడ్డాయి. యేసు, స్తెఫను, పేతురు ప్రార్థించడానికి మోకరించారు (లూకా 22:41; అపొస్తలుల కార్యములు 7:60; 9:40). ప్రార్థించుటకు యేసు సాగిలపడ్డారు (మత్తయి 26:39; మార్కు 14:35ను చూడు). ప్రాముఖ్యమయ్యింది హృదయము యొక్క వైఖరి కాని శరీరానిది కాదు.

"ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు తెలియదు ..." అని పౌలు గుర్తించాడు (రోమా 8:26). వ్యక్తపరచటం కష్టమయ్యి దేవుని యెదుట పెట్టటానికి చేతకాని ఆలోచనలను **ఆత్మ** మన ప్రార్థనలో సహాయం చేయుటకు తీసికొని వెళ్లతాడు.

## ప్రార్థనకు ప్రత్యామ్నాయం లేదు

మన బాధ్యత ఏమైయున్నదో దానినే చేయమని అనేకమార్లు మనం దేవుని అడుగుతాం. ప్రతిదానిని దేవుడు మనకు చేయ వాగ్దానం చేయలేదు. అన్ని కష్టాలనుండి, తప్పిదములనుండి, విపత్తులనుండి కాపాడతానని ఆయన వాగ్దానం చేయలేదు. కొన్నిసార్లు జీవితములోని సమస్యలే ఎడతెగని దీవెనలకంటె విలువైయుంటాయి (హెబ్రీయులకు 12:3–11; యాకోబు 1:2–4). కీర్తనలు 119లో దావీదు యిలా వ్రాసాడు,

> శ్రమ కలుగక మునుపు నేను త్రోవ విడిచితిని. ఇప్పుడు
> నీ వాక్యముననుసరించి నడుచుకొనుచున్నాను (67 వ.).
>
> నేను నీ కట్టడలను నేర్చుకొనునట్లు
> శ్రమ నొందియుండుట నాకు మేలాయెను (71 వ.).

మనకు మనమే చేయవలసినవాటికి గాని లేక మనం దేవుని చిత్తాన్ని జరిగించడానికి గాని ప్రార్థన ప్రత్యామ్నాయం కాదు.

1. హానికరమైన మార్గంలో అలక్ష్యంగా మనలను మనం ఉంచుకొని – అప్పుడు కాపాడమని మనం దేవుని ప్రార్థించ కూడదు. దేవాలయ శిఖరమునుండి దుముకుమని సాతాను యేసునకు చెప్పినప్పుడు, ఆయన యిలా స్పందించాడు "**ప్రభువైన** నీ దేవుని నీవు శోధింపవలదు" (మత్తయి 4:7).

2. విధేయతకు ప్రార్థన ప్రత్యామ్నాయం కాదు. తన ఆజ్ఞలకు లోబడి ఆయన దృష్టికి అంగీకారమైనవాటిని చేసేవారికి దేవుడు తన దీవెనలు అనుగ్రహిస్తాడు (1 యోహాను 3:22).

3. క్రైస్తవులు కానివారు, రక్షింపబడక పాపములో నశించినవారు, ప్రార్థన ద్వారా క్షమింపబడరు. వారు విధేయులు కావాలని క్రీస్తు ఆదేశించారు (హెబ్రీయులకు 5:9; ఫిలిప్పీయులకు 2:12 కూడ చూడు). దేవుని పిల్లలుగా అయినవారు మాత్రమే క్షమింపబడటానికి ప్రార్థించాలి (అపొస్తలుల కార్యములు 8:22).

4. వైద్య సహాయానికి ప్రార్థన ప్రత్యామ్నాయం కాదు. స్వస్థపరచబడటానికి ప్రార్థించమని పౌలు తిమోతికి ఉపదేశించలేదు. తన కడుపు జబ్బు నిమిత్తమును తరచుగా వచ్చు బలహీనతల నిమిత్తము ద్రాక్షారసము కొంచెముగా పుచ్చుకొనమని పౌలు అతనికి తెలిపాడు (1 తిమోతి 5:23). ఏది అతన్ని బాగు చేయగలదో దాన్ని తిమోతి చేయవలసి ఉంది. స్వస్థపరచబడటానికి ప్రార్థించమని మనం ఉపదేశించబడ్డాం (యాకోబు 5:14–16), కాని బాగుపడడానికి మనం ఏమి చేయగలమో దాన్ని మనము అలక్ష్యము చేయకూడదని అది గుప్తం చేస్తుంది. విదితంగా, స్వస్థతను చేకూర్చే వస్తువులను దేవుడు మన లోకంలో ఉంచాడు. మనం ఏమి చేయగలమో దాన్ని చేయాలని ఆయన ఎదురు చూస్తాడు.

వైద్యులను ఉపయోగించడానికి యేసు వ్యతిరేకి కాడు. "రోగులకే గాని ఆరోగ్యం గలవానికి వైద్యుడక్కరలేదు గదా" అని ఆయన చెప్పారు (మత్తయి 9:12; మార్కు 2:17; లూకా 5:31 చూడు).

అద్భుతమైన స్వస్థతలు బైబిల్లో ఎవరు చేసినట్టు ప్రస్తావించబడిందో వారు కేవలము ప్రార్థనవలన చేసినవారు కారు. స్వస్థపరచు శక్తిని యేసు వారికిచ్చాడు (మత్తయి 10:1). అద్భుతమైన వరాన్ని సాధకం చేసికొనుటకు గాను వారికి విశ్వాసము ఉండవలసియుంది. మరియు ఒకవేళ ప్రార్థన కూడ (మత్తయి 17:20, 21). బైబిల్లో దాఖలు చేయబడిన ప్రార్థన మరియు విశ్వాసం మాత్రమే అనేవాటి మీద ఆధారపడి జరిగించలేదు. అద్భుతములు చేయగల శక్తి ఒక వ్యక్తికి యివ్వబడాలి. దాని తరువాతనే తనకివ్వబడిన శక్తిని సాధకం చేసికోటానికి ముందు అతనికి విశ్వాసం కావలసియుంది. నీటిమీద నడచే శక్తి పేతురుకు యివ్వబడింది; అతని విశ్వాసం అతన్ని విడిచిపోయింది గనుక అతడు ఆశాభంగం చెందాడు (మత్తయి 14:31). దయ్యముల నెళ్లగొట్టు శక్తి అపొస్తలులకు యివ్వబడినా, ఒక దయ్యాన్ని వెళ్లగొట్టడంలో వారు విఫలులయ్యారు (మత్తయి 10:1; మార్కు 3:15; 6:13). శక్తిలేనివారై వారు విఫలులు కాలేదు కాని, విశ్వాసము లోపించిన వారయ్యారు (మత్తయి 17:20).

5. పనికి ప్రార్థన ప్రత్యామ్నాయం కాదు. మన అనుదిన ఆహారము కొరకు అడుగవలసిందే (మత్తయి 6:11), కాని దాన్ని పొందటానికి మనమేమియు చేయకుండ ఉండాలని దాని అర్థం కాదు. ఇతరులకు యివ్వగలుగునట్లు మనం పని చేయాలని పౌలు వ్రాసాడు (ఎఫెసీయులకు 4:28). పని చేయనివాడు భోజనం చేయకూడదు (2 థెస్సలొనీకయులకు 3:10). పొందటానికి కేవలం అడుగుమనియే యేసు బోధించ లేదు. అడగటంతోపాటు "వెదకుడి మీకు దొరకును, తట్టుడి మీకు తీయబడును" అని యేసు చెప్పారు (మత్తయి 7:7). మన ప్రార్థనలతో పాటు – వెదకుట, తట్టుట అనే మన భాగాన్ని మనం చేయాలని దేవుడు ఎదురు చూస్తాడు.

న్యూ జెర్సీలో ఒక స్త్రీ తన ఉద్యోగాన్ని పోగొట్టుకుంది. మరొక ఉద్యోగం కొరకు వెదకటం గాని, దరఖాస్తు పెట్టుకోవటం గాని ఆమె చేయలేదు. ఆమె ఈ పనులు చేసినట్లయితే, ఆమె క్రొత్త ఉద్యోగము తన కొరకు కోరుకున్నదే గాని దేవుడు ఆమె కొరకు కోరినది కాదని ఆమె నమ్మింది. ఒక సంవత్సరం తరువాత, ఆమె యింకనూ

ఉద్యోగము లేనిదిగానేయుంది. "వెదకుడి," "తట్టుడి" అనే యేసు ఉపదేశానికి ఆమె లోబడకయే ఉంది.

## ప్రార్థనకు జవాబులు

దేవుడు మన ప్రార్థనలకు ఎలా జవాబిస్తాడో మనమెన్నడు తెలిసికోలేకపోవచ్చు. రోమును సందర్శించాలనే కోరిక పౌలుకు ఉండేది (అపొస్తలుల కార్యములు 19:21). క్రైస్తవులతోను, క్రైస్తవులు కానివారితోను సువార్త యొక్క దీవెనలు అతడు పంచుకో గలుగునట్లు తనను రోముకు పోనిమ్మని దేవుని అడిగాడు (రోమా 1:10–14). ఫిలిప్పును అజోతుకు కొనిపోయినట్టు ఆత్మ ఉచితముగా అతనిని రోముకు కొనిపోయేలా దేవుడు ఏర్పాటు చేయలేదు (అపొస్తలుల కార్యములు 8:39, 40). దీనికి బదులు, రోమా ప్రభుత్వము అతనికి ఉచిత ప్రయాణ సౌకర్యము కల్పించేలా దేవుడు పౌలు యొక్క ప్రార్థనకు బదులిచ్చాడు (అపొస్తలుల కార్యములు 27; 28).

మన ప్రార్థనలకు ఎలాగు దేవుడు బదులిస్తాడో తెలిసికోవటం మన బాధ్యత కాదు. మన ప్రార్థనలకు బదులిచ్చుటకు ఆయన వశములోనున్న అనేకమైన విధానాలలో దేనినైనా ఉపయోగించుకొంటాడనే విశ్వాసంతో మనం ఆయనను అడగాలి. మనలను, యితరులను, ప్రకృతిని లేక యితర విధానాలను ఉపయోగించుటవలన ఆయన వాటికి జవాబు యివ్వగలడు.

మన ప్రార్థనలకు అనుకూల జవాబులను కొన్నిసార్లు మనం ఆపుతాం. వెదకుట, తట్టుట, కనిపెట్టుటయందు విఫలమైనందువలన మన ప్రార్థనలు ఆటంకపరచబడవచ్చు (మత్తయి 7:7, 8; 26:41); సందేహములవలన (యాకోబు 1:6, 7); అడగటంలో మనం తప్పిపోవుటవలన (యాకోబు 4:2బి); తప్పు ఉపదేశాలవలన (యాకోబు 4:3); లేక తప్పుడు జీవితంవల్ల (1 పేతురు 3:7బి, 12) మన ప్రార్థనలు ఆటంకపరచబడవచ్చు.

దేవుడు ప్రార్థనలన్నిటికి జవాబిస్తాడు; ఆయన వాటికి వేరైన మార్గాల్లో జవాబిస్తాడు. "అవును" అని చెప్పి విన్నపాన్ని వెంటనే దయచేయవచ్చు (యాకోబు 5:17, 18). యింకొక జవాబు "కొంచెంసేపు ఆగు" అనేది కావచ్చు. మనవిని విని దయచేయటానికి సరియైన సమయం ఆయన ఎరుగును గనుక దేవుడు అప్పటివరకు వేచియుండవచ్చు (1 సమూయేలు 1:7–17). జ్ఞానియైన దేవుడుగా తరచుగా "లేదు" అని ఆయన అంటాడు (2 కొరింథీయులకు 12:7–9). మత్తయి 26:39లో దేవుడు యేసు ప్రార్థనను విన్నాడు (హెబ్రీయులకు 5:7 చూడు), కాని తన కుమారుని మనవిని ఆయన దయచేయలేదు. యేసు సిలువపై చనిపోవలసిందే. మనకేది శ్రేష్ఠమైనదో దేవుడు దానిని దయచేస్తాడు.

## సంగ్రహం

ప్రార్థనకు జవాబిచ్చు శక్తి దేవునియందే ఉంది, ప్రార్థనయందు కాదు. ప్రార్థనలో మనం దేవుని చేరుటవలన విశ్వంలో ఉన్న మహత్తరమైన శక్తితో మనము చెప్పు

కొంటున్నాము. మనమాయన చిత్తము జరిగించుచూ సహాయము కొరకు అడుగుతుండగా ఈ గొప్ప శక్తితో సంబంధం కలుగుట వల్ల మనం సహాయం పొందుతాం. “కావలసిన” జాబితాను దేవునితో పంచుకొనటం కంటే ప్రార్థన మిన్నయైనది. ప్రార్థనయందు దేవుని మనము స్తుతించాలి, కృతజ్ఞత సమర్పించి మహిమపరచాలి.

యేసు మనకు మాదిరియై ఉన్నారు. దేవునితో సంబంధం పెంచుకొంటానికి ఆయన ప్రార్థించలేదు కాని, ఆయన దేవునితో సన్నిహితంగా ఉన్నారు గనుక ప్రార్థించారు. మన ప్రార్థనా జీవితాల్లో కూడ దేవునితో మనకున్న సన్నిహితత్వం కనిపిస్తుంది. దేవుని ఎరిగి ఆయనతో నడవటానికి మనం ప్రయాసపడాలి. ఆయనతో మనం సరియైన సంబంధం కలిగియున్నట్టయితే ఆయనతో మనం సంగతులు చెప్పుకోగోరతాము.

సూచనలు

[1]Peter Toon, “Prayer,” in *The New International Dictionary of the Bible*, ed. J. D. Douglas and Merrill C. Tenney (Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan Publishing Co., 1987), 817. [2]రోమా 1:10; 10:1; 2 కొరింథీయులకు 13:7, 9; ఎఫెసీయులకు 1:16; ఫిలిప్పీయులకు 1:4, 9; కొలొస్సయులకు 1:3, 9; 1 థెస్సలొనీకయులకు 1:2; 2 థెస్సలొనీకయులకు 1:11; 2 తిమోతి 1:3; ఫిలేమోను 4. [3]రోమా 15:30; 2 కొరింథీయులకు 1:11; ఫిలిప్పీయులకు 1:19; కొలొస్సయులకు 4:3; 1 థెస్సలొనీకయులకు 5:25; 2 థెస్సలొనీకయులకు 3:1; హెబ్రీయులకు 13:18.